




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 25 జూలై 2025


## నర్సింగ్ కళాశాల నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

:దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి

- జేఎన్టీయూ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి.
- చౌటకూర్ లో కేజీబీవీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్ ల నిర్మాణాలకు స్థల పరిశీలన.
- చౌటకూర్ మండలంలో ప్రజా ప్రతినిధులతో సమావేశమైన మంత్రి.
- చౌటకూర్ ,అందోల్ మండలాలలో మంత్రి పర్యటన.





మిగతా 8లో

### 38 కిలోల పల్లాడియం కార్బన్‌తో

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- రూ.1.52 కోట్ల విలువైన ముడి పదార్థం స్వాధీనం
- ముగ్గురు అరెస్ట్
- నిందితుల వివరాలు ఎస్పీ వెల్లడి




మిగతా 5లో

## పార్క్ స్థలంలో అక్రమంగా రోడ్డు నిర్మాణం

### - పర్యవేక్షణ లోపంతో పార్క్ స్థలం కబ్జా



మిగతా 8లో

# వెంచర్లు, మట్టి మాఫియా





### అధికారుల మౌనమే రక్షణ కవచమా?

సూక్ష్మ పరిశీలనలో బయటపడుతున్న పాత కథనాలు – కొత్తగా పెరుగుతున్న దందాలు కొండాపూర్ మండల పరిధిలో నెలలుగా వెలుగులోకి వస్తున్న అక్రమ వెంచర్లు, మైనింగ్ మాఫియా పనితీరుపై గతంలో పత్రికలు చెబితే కదిలిన అధికారులు ఇప్పుడు మళ్లీ నిశ్చలంగా వ్యవహరిస్తున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మండల స్థాయి అధికారులు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్న ఆదేశాలున్నా... జిల్లా స్థాయి నుంచి వస్తున్న ఒత్తిడులు, పాలక వర్గాల సంక్షేమం వైపు మొగ్గుచూపే అధికారుల తీరు మాఫియాలకు పరోక్షంగా అండగా నిలుస్తోందనే ప్రచారం బలపడుతోంది.

**ప్రభుత్వ వ్యవస్థపై పోరు కాకుండా భాగస్వామ్యమా?**

స్థానికంగా జరుగుతున్న వ్యాపార లావాదేవీలు హైదరాబాద్ వరకు విస్తరించినట్లు సమాచారం. రాత్రివేళల్లో అక్రమ మట్టి తవ్వకాలు, భూమి నదుల పరీవాహక ప్రాంతాల్లో పర్మిషన్ లేకుండా నిర్మాణాలు సాగుతుండటం, కొన్ని పార్టీ నాయకులు “ అధికారులపై ఒత్తిడి తెచ్చి అక్రమాలపై చర్యలు తీసుకోకుండా ఆపేస్తున్నారని ఆరోపణలు వెలువడుతున్నాయి.

**సిండికేట్ సెటప్ – రాజకీయాలకు డబ్బు సిద్ధం?**

ఒకటి కాదు రెండు కాదు... కొంతమంది ప్రతిపక్ష నేతలతో పాటు అధికార పార్టీకి చెందిన స్థానిక నేతలు కలిసే సిండికేట్ స్థాపించారని, అక్రమంగా మట్టి వ్యాపారం ద్వారా కోట్లు గడు–స్తున్నారని సమాచారం. ఈ మొత్తాలన్నీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖర్చు చేయడానికి సిద్ధం చేస్తున్నారన్నదే సామాన్యుల అనుమానం.

# పి ఆర్ సి నీ వెంటనే అమలు చేయాలి



అక్బర్పేట/ భూంపల్లి, మేజర్ న్యూస్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పిఆర్సి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని మండిపడుతూ గురువారం రోజున యూ ఎస్ పి ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మొదటి దశ పోరాట కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల రెవెన్యూ అధికారికి భోజన విరామంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ర్యాకం మల్లేశం,జిల్లా కార్యదర్శి శివాజీ, యూ టి ఎఫ్ మండల కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ జూలై 2023 నుండి వెంటనే పిఆర్సి ప్రకటించాలని, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్ ప్రకటించాలనీ డిమాండ్ చేశారు .

అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. 5571 పి ఎస్ హెచ్ఎం పోస్టులు ప్రకటించాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయాలన్నారు. జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి ప్రైమరీ స్కూల్లో ఇద్దరు టీచర్లు, 40 మంది పిల్లలు దాటితే 5 మంది టీచర్లు ఉండేలాగా పాఠశాలలను బలోపేతం చేయాలనీ తెలిపారు. పెండింగ్లో ఉన్న 5 డి ఏ లలో కనీసం 2 ఇవ్వాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ సిపిఎస్ రద్దు,పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎం యాదయ్య, యూటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎం డి ఇస్మాయిల్, టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్లు సిహెచ్ నాగరాజు, బైరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాదారంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

## మొక్కలు నాటిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



జిన్నారం మేజర్ న్యూస్:గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో ఎల్ ఎస్ జి టీం ఆధ్వర్యంలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం గౌడ్ పాల్గొని మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి కేటీఆర్ చిత్రపటంతో ఉన్న కేకు ఖడ్గంతో కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఖాళీ స్థలాల్లో నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు అసహనంతో ఉన్నారని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కేటీఆర్ నాయకత్వంలో మెజారిటీ స్థానాలు టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్, సత్యనారాయణ, ఆంజనేయులు, శివరాజ్, కదిర్, రవీందర్, జనార్ధన్, మాజీ ఎంపీటీసీ భార్గవ్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, జిన్నారం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, గణేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నానో డిఏపి వాడకం పై అవగాహన

రామాయంపేట మేజర్ న్యూస్ : వ్యవసాయంలో నూతనంగా వస్తున్నటువంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అలవర్చుకోవాలని అప్పుడే రైతుల యొక్క పెట్టుబడి ఖర్చులు తగ్గి అధిక పంటల దిగుబడి పెరిగి అధిక ఆదాయం ఆదాయం పొందే అవకాశం ఉందని ఇన్చార్జి వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు ఈరోజు నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి తో కలిసి రైతులకు నానో డిఏపి వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ నానో డిఏపి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడినటువంటి ప్రత్యేక రకమైన ద్రవరూపమైన ఎరువు ద్వారా మొక్కల యొక్క పత్రాల రంధ్రాల ద్వారా పోషకాలు నేరుగా మొక్కలోకి వెళ్లడం ద్వారా పంటలు దిగుబడిపై గణనీయమైన సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉంది ముఖ్యంగా ప్రారంభ దశలో మొక్కలకు భాస్వరం ఎరువులు వాడడం ద్వారా వేరు వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది వేరు వ్యవస్థ బాగా పెరిగినప్పుడే పంటలు ఏపుగా పెరిగి మంచి దిగుబడి ఇచ్చే అవకాశం ఉంది మరియు బాస్వరం ఎరువుల ద్వారా పూత దశలో కూడా మంచి సానుకూల ప్రభావం ఉండే అవకాశం ఉంటుంది క్షేత్రస్థాయిలో రైతులు మోతాదుకు మించి ముఖ్యంగా రసాయన ఎరువులు అయినటువంటి 20.20.0.13, డిఏపి లను మోతాదుకు మించి వాడడం ద్వారా నేల కాలుష్యంతో పాటుగా రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి అదేవిధంగా సాంప్రదాయ పద్ధతిలో గుళికల రూపంలో వేసినటువంటి ఎరువుల్లో కేవలం 30 నుంచి 40% మాత్రమే పంట



తీసుకోవడం జరుగుతుంది మిగతా ఎరువులు వృధాగా పోయే అవకాశం ఉంటుంది ఈ నానో టెక్నాలజీ ద్వారా తయారుచేసిన నానో డిఏపి విధానంలో పత్ర రంధ్రాల ద్వారా భాస్వరం ఎరువులు మొక్కలకు 70 నుంచి 80 శాతం సంగ్రహించడం ద్వారా ఎరువుల ఎరువుల వినియోగ సామర్థ్యం పెరిగి రైతుకు పంట దిగుబడిలో మంచి ప్రభావం చూపుతుంది ముఖ్యంగా రైతుకు అతి తక్కువ ఖర్చుతో ఈ ద్రవరూప ఎరువులు వాడడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయి ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై వ్యవసాయ శాఖ ద్వారా క్షేత్రస్థాయిలో విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి గారితో పాటుగా కంపెనీ ప్రతినిధులు పి శ్యాంసుందర్ రెడ్డి ఎన్.చిత్తరంజన్ దాస్ ప్రాథమిక సహకార సంఘం కార్యనిర్వాహణ అధికారి గోపాల్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

# చల్మెడ బిటీ రోడ్డు పనులు ప్రారంభించేది ఎప్పుడు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుంతలు గుంతలు గా బురద మయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డు మరమ్మత్తులకై నిధులు మంజూరైన రోడ్డు పనులు ప్రారంభించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్డు బాగా లేకపోవడం వల్ల బస్సు కూడా బంద్ కావడం జరిగిందని ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి రోడ్డు పనులు ప్రారంభించాలన్నారు.



# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన తుమ్మల మల్లయ్య,కు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో 2లక్షల ఎల్ఓసి మంజూరు అయ్యింది.ఈ మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల రమేష్,చేతుల మీదుగా బాధితుని కుమారుడు సురేష్,కు ఎల్ఓసిని అందజేశారు.ఎల్ఓసికి సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,కుగ్రామ కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు బొమ్మన శ్రీనివాస్, యాదవ రెడ్డి, రెడ్డి యాదగిరి, జంగి యాదగిరి, జంగి శ్రీనివాస్,పరశు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామాయంపేటలో

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**: ప్రొఫెసర్ హుస్సేన్**

రామాయంపేట మేజర్ న్యూస్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రామాయంపేటలో అతిధి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.కళాశాల విద్యా శాఖ సంచాలకుల ఉత్తర్వుల ప్రకారం 2025- 26 విద్యా సంవత్సరానికి మంజూరైన పోస్టుల వివరాలు:

తెలుగు - 1
ఇంగ్లీష్ - 1
వృక్ష శాస్త్రం - 1
జంతుశాస్త్రం - 1
గణిత శాస్త్రం - 1
భౌతిక శాస్త్రం - 1
రసాయన శాస్త్రం - 1
అర్థశాస్త్రం - 1
చరిత్ర - 1
రాజనీతి శాస్త్రం - 1
కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ - 1
వాణిజ్యశాస్త్రం - 1

**అర్హతలు:** సంబంధిత సబ్జెక్టులో కనీసము 55% మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో కనీసము 50% మార్కులు ఉన్న వారు కూడా అర్హులు. సంబంధిత సబ్జెక్టులలో పీహెచ్.డి. లేదా నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (NET) లేదా స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (SET) ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుంది. పీహెచ్.డి. లేదా నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (NET) లేదా స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (SET) ఉత్తీర్ణులైన అభ్యర్థులు లేని సందర్భములో బోధనా అనుభవము ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుంది. ఆసక్తి, అనుభవము ఉన్న అభ్యర్థులు, జూలై 26, శనివారం , సాయంత్రం 4:00 గంటల లోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ లో ప్రత్యక్షంగా దరఖాస్తు ఫారమ్‌ను సంబంధిత విద్యార్హత పత్రాలను జతచేసి సమర్పించవలసిందిగా కోరారు. దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులకు జూలై 28, సోమవారం రోజు ఉదయం 11:00 గంటల నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ ప్రాంగణంలో డెమో మరియు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయబడును.

## వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాయికోడ్ మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య సూచించారు మరో రెండు రోజుల పాటు మారి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు అందువలన అవసరమైతే తప్ప బయటకి రాకూడదని తెలిపారు పాటుపడ్డ ఇండ్లలో ఉండొద్దని మరియు అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలు పంటి భద్రతమైన చోట ఉండాలని వారు కోరారు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని సూచించారు.

# కేటీఆర్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ

కొండాపూర్ మేజర్ న్యూస్ : కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకుడు పడమటి అనంత్ రెడ్డి ఓ ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. మునిదేవునిపల్లి నుండి గొల్లపల్లికి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే, నడకన వెళ్ళే విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు.





విద్యార్థుల భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని అనంత్ రెడ్డి తెలిపారు. యువతకు మార్గదర్శిగా నిలిచే విధంగా ఈ సేవా కార్యక్రమం ప్రశంసలు అందుకుంటోంది.

# స్థానిక ఎన్నికల హీట్ ప్రారంభం
## – ఓటర్లను ఆకట్టుకునేలా నేతల హస్తకళలు!

కొండాపూర్ మేజర్ న్యూస్ : బర్త్డేలు, పండుగలు, శుభకార్యాల్లో బహుమతుల పంచిణీతో ఓటర్ల మనసు దోచేందుకు నేతల ప్రచార జోరు పెరిగిన కొండాపూర్ మండల గ్రామాల్లో రాజకీయ వేడి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల వేళ కొండాపూర్ మండల పరిధిలోని గ్రామాల్లో రాజకీయం వేడెక్కుతోంది. వివిధ పార్టీల నాయకులు ప్రజల్లోకి చేరేందుకు వినూత్న పద్ధతులలో బరిలోకి దిగారు. బర్త్డేలు, పండుగలు, శుభకార్యాల్లో భాగంగా బహుమతులు పంపిణీ చేస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ఇటీవల గ్రామాల్లో కొన్ని బర్త్డే పార్టీల్లో మితిమీరిన ఖర్చులతోపాటు బహుమతుల వర్షం కురుస్తుండటంతో, "ఇవన్నీ ఎన్నికల ముందస్తు ప్రచారమే!" అని స్థానికులు చర్చించుకుంటున్నారు. తమకు




అవకాశం వస్తే ప్రజల ఆశీస్సులతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని పలువురు నేతలు చెబుతున్నారు. ప్రజలకు చేరువ–య్యేందుకు పంచాయతీ స్థాయి నాయకు లు ఇప్పుడే ప్రచార దశలోకి ప్రవేశిం చినట్లు తెలుస్తోంది. అభ్యర్థిత్వం అధికా రికంగా ప్రకటించకముందే ఇలా ముంద స్తు ప్రణాళికలు ప్రారంభమవడం గమనార్హం. ఇవన్నీ స్థానిక ఎన్నికల రాజకీయాలకు కొత్త ప్రణాళిక లు వేస్తున్నాయి.

# శిథిలావస్థకు చేరిన గృహాలను ఖాళీ చేయాలి
## : మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టుటకు మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ గురువారం రోజున 23 వ వార్డులో పర్యటించారు. వార్డులో ఉన్నటువంటి విశ్వ హాస్పిటల్ వారు మురికి కాలువ పై స్లాబ్ ఏర్పాటు చేయటం వలన వర్షపు నీరు ప్రవాహానికి అడ్డంకిగా ఉన్నందున వెంటనే వారికి నోటీసులు జారీ చేసి అట్టి స్లాబ్ నీ తొలగించి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు. బల్దావా కాంప్లెక్స్ దుకాణాదారులు దుకాణాలలో వెలువడిన చెత్తను కింద వేయట గమనించి వెంటనే వారికి జరిమానా విధించాలని అధికారులను తెలిపారు.అనంతరం 28 వార్డులో పర్యటిస్తూ శిథిలావస్థకు చేరిన గృహాలను ఖాళీ చేయాలని వర్షాల కారణంగా శిథిలావస్థకు చేరిన గృహాలు కూలి ప్రాణాపాయం కలిగే అవకాశం ఉంటుందని వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని వార్డు ప్రజలకు సూచించారు. వార్డులో పర్యటిస్తున్న సమయంలో కలీల్ అనే ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారుడి పునాది స్థాయిలో ఉన్నటువంటి నిర్మాణ పనులను పరిశీలించారు. శివశక్తి కాలనీలో వర్షపు నీరు నిలిచాయాన్న ఫిర్యాదు మేరకు వెళ్లి పరిశీలించటం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకం లక్ష్మణ్,మల్లికార్జున్, పృథ్వి,ప్రవీణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.




# డంప్ యార్డ్ పై చర్యలు తీసుకోండి
## : బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి డిమాండ్

జిన్నారం మేజర్ న్యూస్:గత కొన్నేళ్లుగా డంప్ యార్డ్ పై పిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడంతో బుధవారం స్థానికులతో కలిసి బొల్లారం మున్సిపల్ బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చెత్త తరలించే వాహనాలను అడ్డుకున్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ లో స్మశాన వాటిక సమీపంలో ఉన్న డంప్ యార్డ్ కారణంగా దుర్వాసన వస్తుందని, ఒకటో వార్డు, 11వ వార్డు స్థానిక ప్రజలు ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని స్థానికులు మున్సిపల్ అధికారులకు పిర్యాదులు చేసారు. అధికారులు బదిలీలు జరిగి కొత్త అధికారులు వస్తున్నారు తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదని స్థానికులు ఆరోపించారు. బుధవారం చెత్త తరలించే వాహనాలను అడ్డుకోవడంతో మున్సిపల్ కమిషనర్ కిషన్ అక్కడికి చేరుకుని సమస్యలు అడిగి తెలుసుకున్నారు వారం రోజుల్లో స్మశాన వాటిక చుట్టుపక్కల మున్సిపల్ శానిటరీ సిబ్బందితో శుభ్రపరచి సమస్య తీరుస్తామని హామీ ఇచ్చారు. సమస్యలపై స్థానికులతో పాటు బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు కేజెఆర్





ఆనంద్ కృష్ణారెడ్డి సమస్యలపై కమీషనర్ కు వివరించారు. సమస్యలపై త్వరగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం స్థానికులతో కలిసి బొల్లారం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని మరోసారి డంపు యాడ్ సమస్య పై స్థానిక ప్రజలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని ఆయన హెచ్చరించారు.

# రామాయంపేట లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు
## - కేక్ కట్ చేసిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి
## – సంబరాలు చేసుకున్న టిఆర్ఎస్ కార్యకర్తలు..







రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట లోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి,టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల నడుమ కేకు కట్ చేసి కేటీఆర్ కు రామాయంపేట మండల,బిఆర్ఎస్ కుటుంబ సభ్యుల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులందరూ కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. కేటీఆర్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకుల కార్యకర్తలు మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇచ్చి గట్టిగా పోరాడే శక్తిని ఇవ్వాలని అన్నారు. గత 10 సంవత్సరాల్లో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, ఐటి,పురపాలక సంఘం మంత్రిగా కేటీఆర్ ఎన్నో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. పలు శాఖలకు మంత్రిగా ఉండి తెలంగాణ ను ప్రగతి పథంలో ముందుండి నడిపిస్తూ, ఆ పదవి కే వన్నె తెచ్చారని కొనియాడారు. తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాటం చేస్తున్న కేటీఆర్ కు భగవంతుడు మరింత శక్తిని ఇవ్వాలని ఈ సందర్భంగా అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రానికి మరెన్నో సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్. మాజీ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి పుట్టి యాదగిరి బాదేచంద్రం పాతూరి ప్రభావతి ఉమామహేష్ రాజు యాదవ్ రాములు . శ్రీకాంత్ సాగర్. తదితర నాయకులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డు పంపిణీ



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం ఈరోజు మండల రైతు వేదికలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల అమలు చేస్తూ. ప్రతి సామాన్యుడికి రేషన్ కార్డు ఎంతో అవసరం నిమిత్తము గత ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసి ఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వలేని కారణంగా ముఖ్యమంత్రి పేదల అందరి ఆకలి తీర్చడానికి సన్నబియ్యాన్ని ప్రవేశపెట్టి సన్న బియ్యం ప్రతి పేదవాడికి అందాలని ఉద్దేశంతో రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టడంఎంతో ఈరోజు కొల్చారం రైతు వేదికలో కొల్చారం మండలానికి మంజూరైన 380 కొత్త రేషన్ కార్డులను . 1800 ఆడింగ్ కార్డులను పంపిణీ చేయడానికి జిల్లా కలెక్టర్ వస్తున్నందున మీ గ్రామాల లిస్టు కాంగ్రెస్ పార్టీ నాయకులకు పంపడం జరిగింది అట్టి లిస్టులు చూసుకొని ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారున్ని మండల కేంద్రానికి తీసుకువచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం చేసే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తీసుకువెళ్లగలరు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కొల్చారం మండల కేంద్రానికి వస్తున్నందున పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలురాగలరు కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్.

# పిల్లల పట్ల తల్లి దండ్రులు జాగ్రత్త వహించాలి

## : పోలీస్ కమీషనర్ అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రాజెక్టులు, చెరువులోకి బారీగా వరద నీరు చేరుతున్నందున ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కమీషనర్ అనురాధ గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఒంటరిగా మరియు ఫ్రెండ్స్ తో పిల్లలను ఈతకు పంపవద్దని తెలిపారు. పిల్లల గురించి తల్లిదండ్రులు సమయం కేటాయించాలన్నారు. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన భాధ్యత తల్లిదండ్రులపైనే ఉందన్నారు.




ఏదైనా ప్రమాదం జరగకముందుకు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు, స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపరాదన్నారు. పిల్లలకు నీటి లోతు తెలవనందున అందులోకి జారీ



చనిపోవడం జరుగుతుందన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లలు అర్ధాంతంగా చనిపోతే తల్లిదండ్రుల మనోవేదన ఎవ్వరూ తీర్చలేనిదని పేర్కొన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రత్యేకంగా పండుగ దినాలు సెలవు రోజులలో జిల్లాలో ఉన్న ప్రాజెక్టుల వద్ద పెద్దపెద్ద చెరువుల వద్ద పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టుల సందర్శనకు వచ్చేవారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రాజెక్టు లోపలికి వెళ్లవద్దని తెలిపారు. ప్రాజెక్టుల వద్ద పెద్దపెద్ద చెరువుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ ను ముమ్మరం చేయడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టుల వద్ద హెచ్చరిక బోర్డ్స్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు సందర్శనకు రావడానికి అనుమతి లేదని ఎట్టి పరిస్థితుల్లో కూడా కట్టపైకి ఎక్కవద్దని చేపలు పట్టడానికి ప్రాజెక్టు లోపలికి దిగవద్దని సూచించారు.

# నిరాశ్రయుల ఆశ్రమం ను పరిశీలించిన

## అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో ఉన్న నిరాశ్రయుల ఆశ్రమం నిర్వహణా తీరును గురువారం రోజున అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తో కలిసి పరిశీలించారు. నిరాశ్రయులతో మాట్లాడటం జరిగింది. వారి పేర్లు, వారి నివాస ప్రాంత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి భోజనం పెడుతున్నారు అని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ లో నమోదు చేసినటువంటి వివరాలను పరిశీలించి రిజిస్టర్ లో ఉన్న పేర్లను చదివి వారు అక్కడ ఉన్నారా లేరా అని తనిఖీ చేశారు. పట్టణంలోని ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలలో పట్టణ నిరాశ్రయుల ఆశ్రమం గురించి తెలిసేలా ప్రచార బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు ఏదైనా అనారోగ్య సమస్యలు వచ్చినట్లయితే వారిని వెంటనే దగ్గరలోని ప్రభుత్వం ఆస్పత్రిలో చూపించాలన్నారు. ఆశ్రమంలో ఉన్నటువంటి శౌచాలయాలను పరిశీలించారు. శౌచాలాయాలను ప్రతిరోజు శుభ్రం చేయించాలన్నారు. శౌచాలయానికి ఉన్నటువంటి డోర్ సరిగా లేకపోవడం గమనించి వెంటనే మరమత్తు చేయించాలని ఆదేశించారు. ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు మరియు నిరాశ్రయులకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఆశ్రమంలో ఉన్న సమయంలో వినోదం కోసం వారు అడిగిన ఆట వస్తువులు తెప్పించాలని తెలిపారు. వారి వెంట హన్మంత్ రెడ్డి, విద్యాసా గర్, రేణుక, జ్యోతి తో పాటు తదితరులు ఉన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

## : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



అక్బురుపేట భూంపల్లి/మేజర్ న్యూస్ : అక్బురుపేట/ భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన చుక్క పెద్ద పోశయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం వారి భౌతికాశయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సందర్శించి ఘన నివాళులర్పించారు. అలాగే వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్నిచ్చి ఓదార్చరు. ఈ కార్యక్రమంలో నాయకులు జన్నారెడ్డి, అక్బర్ పేట భూంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి, దుబ్బాక పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, మాజీ ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్, భూంపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దోమకొండ నర్సింలు, మాజీ ఎంపిటిసి ఉల్లెంగల నవ్య- నరేష్, మాజీ వార్డ్ సభ్యులు అంబేద్కర్, రాజు, అయితం శ్రీనివాస్, బాలచారి, పాపని సురేష్, నందాల కిషన్, కుర్మా స్వామి, ఇతరులు ఉన్నారు.

# సుడిగాలి పర్యటన

## : ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర రాజనర్సింహ



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండల కేంద్రంలో, 13 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ దావకాన పనులు, ఆరోగ్యశాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ, గురువారం నాడు పరిశీలించినారు. తొందరగా పూర్తి చేయాలని సూచన చేసినారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ ఆవరణలో మరికొన్ని దుకాణాలను ,శట్టర్స్, నిర్మించాలని సూచించారు. ఒక కిలోమీటరుపొడవు, నాలుగు లైన్ల రోడ్డు పనులు ప్రారంభించాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శశిధర్ గౌడ్ ను పరామర్శించిన కేటీఆర్

**- తన జన్మదిన వేడుకలు అభిమాని ఇంట్లో**

**- భారిగ తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు**



పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు మండల పరిదిలో నీ ఇంద్రేశం గ్రామంలో నివాసం ఉంటున్న బిఆర్ఎస్ పార్టీ, సోషల్ మీడియా, శశిధర్ గౌడ్ నీ ఇటీవల అరెస్టు చేసి జైలుకు తరలించడంతో, విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు గురువారం ఇంద్రేశం పరిధిలో నివాసముంటున్న తన ఇంటికి





చేరుకొని శశిధర్ గౌడ్ ని పరామర్శించారు. తన పుట్టినరోజు వేడుకలను శశిధర్ గౌడ్ ఇంట్లో జరుపుకున్నారు. కేటీఆర్ ను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున అభిమానులు ఇంద్రేశం గ్రామానికి చేరుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన కార్యకర్తలను అరెస్టులు చేయడం సరైన నిర్ణయం కాదు అని ఆయన తెలిపారు. ప్రతి కార్యకర్తకు టిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో అందోల్ నియోజకవర్గం

**- చౌటకూర్ మండలాన్నికి, కొత్తగా నిర్మించబోతున్న పోలీస్ స్టేషన్, కేజీవీబీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు స్థల పరిశీలన చేసిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**



**అందోల్ నియోజకవర్గ పర్యటనలో చౌటకూర్ , జోగిపేట మండలాలలో పర్యటన**

పుల్కల్ మేజర్ న్యూస్: చౌటుకూరు మండల కేంద్రం లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి గురువారం జేఎన్టీయూ నూతనంగా నిర్మించబోతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోలీస్ స్టేషన్, కేజీవీబీ పాఠశాల నిర్మాణాల కోసం స్థల పరిశీలన చేశారు అనంతరం చౌటకూర్ మండల కేంద్రంలో ఉన్న హెూటల్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు . హెూటల్ లో తయారు చేస్తున్న వంటకాలను పరిశీలించారు . ఫుడ్ సేఫ్టీ నిబంధలను పాటించాలని నిర్వాహకులకు తెలి పారు అనంతరం , సుల్తాన్ పూర్ జేఎన్టీయూ కాలేజీ ప్రహారి గోడ నిర్మాణ పనులను పరిశీలించారు జేఎన్టీయూ విద్యార్థుల కు మంత్రి సహకారం తో అందించిన 100 సైకిల్ లను పరిశీలించారు ఈ సందర్బంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ సైకిల్ ను స్వయంగా నడిపి ఆనందం వ్యక్తం చేశారు . సుల్తాన్ పూర్ జేఎన్టీయూ కాలేజీ లో అధునాతన ఆడిటోరియం ను , 200 ఫీట్ల టవర్ ను , అత్యాధునిక సైన్స్ ల్యాబ్ లను నిర్మిస్తున్నామన్నారు. పర్యటనలో భాగంగా జోగిపేట లో నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను శర వేగంగా పుర్తి చేయాలనీ మంత్రి అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి వెంట ఆర్ డి ఓ పాండు , త్రిష రాజనర్సింహ, మండల రెవిన్యూ అధికారులు , ఇంజనీరింగ్ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నత్తి దశరథ్, గోవర్ధన్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామచందర్ రెడ్డి,





ఈశ్వర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, మైపాల్ రెడ్డి, సార సంజయ్, మల్లికార్జున్ గౌడ్, లక్ష్మణ్, మౌలానా, దేవయ్య, వసంత్ గౌడ్, రమేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 38 కిలోల పల్లాడియం కార్బన్‌తో అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**✦ రూ.1.52 కోట్ల విలువైన ముడి పదార్థం స్వాధీనం ✦ ముగ్గురు అరెస్ట్ ✦ నిందితుల వివరాలు ఎస్పీ వెల్లడి**

సంగారెడ్డి మేజర్ న్యూస్ : పల్లాడియం కార్బన్ దొంగతనాల కేసులో అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను సంగారెడ్డి జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. సుమారు రూ.1.52 కోట్ల విలువ గల 38 కిలోల పల్లాడియం కార్బన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు, హ్యుందాయ్ క్రెటా కారు, ఐదు సెల్‌ఫోన్లు పోలీసులు రికవరీ చేశారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ (ఐపిఎస్) వివరాలు వెల్లడించారు.



2024 డిసెంబరు 1-2 తేదీల మధ్య రాత్రి, ఐడిఏ బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాంపెక్స్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పల్లాడియం కార్బన్ దొంగతనం జరిగింది. (ఏ జి ఏం ) పి.కామేశ్వర శర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా, సిసిఎస్ సంగారెడ్డి మరియు ఐడిఏ బొల్లారం పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, నమ్మదగిన సమాచారం మేరకు గురువారం ఉదయం 6 గంటలకు కాజిపల్లి ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్డులో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 38 కిలోల పల్లాడియం కార్బన్, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేశారు.

**అరెస్ట్ చేసిన నిందితులు**

1. అమోల్ బాపు జాగడే (29), లేబర్ కాంట్రాక్టర్ - పూణే జిల్లా, మహారాష్ట్ర
2. రవీంద్ర భగవాన్ భడర్ (29), డ్రైవర్ - భిగ్వాన్, మహారాష్ట్ర
3. గణేష్ మహాదేవ్ రాథోడ్ (28), మెడికల్ షాప్ సేల్స్‌మ్యాన్ - ధారాశివ్ (ఒస్మానాబాద్) జిల్లా, మహారాష్ట్ర

**పరారీలో ఉన్న నిందితులు:** సాంబశివుడు, అక్షయ్ చవాన్, లాలా పాటిల్

**నేర పూర్వవైభవం:**




ప్రధాన నిందితుడు సాంబశివుడు ఫార్మా కంపెనీల్లో పనిచేసిన అనుభవం ఆధారంగా పల్లాడియం కార్బన్ విలువను గుర్తించి, అక్రమ లాభాల కోసం ముఠా ఏర్పాటు చేశాడు. పూణేలో పరిచయమైన అన్మోల్ జాగడే, ప్రసాద్ సహా ముఠా సభ్యులతో కలిసి పలు దఫాలుగా దొంగతనాలు జరిపాడు.

**ముందుగా నమోదైన కేసులు:**

2022: రాంపెక్స్ ల్యాబ్స్, ఐడిఏ బొల్లారం - 6.11 కిలోల పల్లాడియం దొంగతనం

2023: న్యూ ల్యాండ్ కంపెనీ, గుంటపల్లి-35 కిలోల పల్లాడియం దొంగతనం

2025: అరీన్ లైఫ్ సైన్సెస్, సదాశివపేట-127.35 కిలోల పల్లాడియం దొంగతనం

ఇతర రాష్ట్రాల్లో పలు రసాయనాల దొంగతనాలు (గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక)

**తాజా కేసుల చేర్పు:**

1. క్రైం నెం.216/2024-8 కిలోల పల్లాడియం - విలువ: ₹24 లక్షలు
2. క్రైం నెం.22/2022 - 6.11 కిలోలు - ఐడిఏ బొల్లారం
3. క్రైం నెం.58/2025 - 110 కిలోల తడి & 55 కిలోల పొడి పల్లాడియం - సదాశివపేట
4. క్రైం నెం.168/2023-35 కిలోల పల్లాడియం కార్బన్ - గుమ్మడిదల
5. క్రైం నెం.20/2025 - వివిధ రసాయనాలు - 16.81 కిలోల - బీదర్
6. గుజరాత్ - సోడియం గ్లూకోనేట్ - 5 కిలోలు (₹95,000 విలువ)
7. కుర్కుంబ్ - బ్రిన్జ్ కెమికల్ పౌడర్ - 7.55 కిలోలు (₹2 లక్షలు విలువ)
8. ముంబై - రసాయన పౌడర్ - 18 కిలోలు (₹70,000 విలువ)

**అభినందనలు - రివార్డులు:**

ఈ కేసును చేధించిన సిబ్బందిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ప్రశంసించారు. ముఖ్యంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్లు వి.శివకుమార్, పి.రాము నాయుడు, రవీందర్ రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్ తదితరులను అభినందించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**బొల్లారం పి హెచ్ సి డాక్టర్ నిర్మల రెడ్డి**

**మున్సిపాలిటీ కార్యాలయంలో అవగాహన సదస్సు**



జిన్నారం మేజర్ న్యూస్:సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని బొల్లారం మున్సిపల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నిర్మలా రెడ్డి అన్నారు. గురువారం బొల్లారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బోదకాల వ్యాధి నివారణకు ఆగస్టు 10వ తేదీ నుంచి 15 రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా రెండు సంవత్సరాల పైబడిన వారికి ఆల్బెండజోల్ మాత్రాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ చంద్ర శేఖర్, మున్సిపల్ కమిషనర్ బి.కిషన్, ఆర్వో నర్సింలు, మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్, కార్యాలయ అధికారులు సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# జంమ్గి గ్రామంలో ఘనంగా నిర్వహించిన

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి జన్మదిన వేడుకలు**



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండలంలోని జంమ్గి (కే) గ్రామంలో ఘనంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రత్నారెడ్డి వార్డు మెంబెర్స్, మరియు గ్రామ పెద్దలు,యువకులు పాల్గొని ఘనంగా నిర్వహించారు.

# చదువుతోనే మహిళల భవిష్యత్తు

**: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య,**

**సంగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాల, వసతి గృహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... విద్యార్థినులు, విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తును స్వయం సాధికారత వైపు తీర్చిదిద్దుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ వర్షాన్ని లెక్కచేయకుండా సంగారెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలనుకళాశాల ప్రాంగణం ను సందర్శించారు . కళాశాల ప్రాంగణం లో నిర్వహిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని కూడా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. చదువుతో నే మహిళలకు భవిష్యత్తు, భద్రత అని అన్నారు . వసతి గృహంలో సౌకర్యాలు ఎలాఉన్నాయి అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు .విద్యార్థుల హాజరును పరిశీలించిన కలెక్టర్, తరగతుల నిర్వహణ పద్ధతులు, అధ్యాపకుల వివరాలు ఆరా తీశారు. వసతి గృహంలో శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహిళా కళాశాలలో భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. రాత్రివేళ భద్రతా సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో ఉన్నాయా అని ప్రశ్నించారు . సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల అన్నారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వసతిగృహ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అరుణాబాయి , సంగారెడ్డి తాసిల్దార్ జయరామ్, వసతి గృహ సంక్షేమ అధికారి కల్పన ,సిబ్బంది పాల్గొన్నారు .

# ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

రేగోడు మేజర్ న్యూస్: ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశానుసారం గురువారం రేగోడు లో మాజీ మంత్రి రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఒక్కరికి ఓకరు కేక్ తినిపించుకొని జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్,పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు వినోద్ కుమార్, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మొయిజోద్దీన్, మాజీ సర్పంచ్ లు బి.నర్సింలు, రవీందర్,అల్తాఫ్ హుస్సేన్ ,గోపాలకృష్ణ,పార్టీ శ్రేణులు గురునాథ్ రెడ్డి,రాజ్ కమల్,బాలయ్య,వీరారెడ్డి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## -స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లను గెలవాలి : బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ అన్నారు. గురువారం మండలంలోని పుల్లూరు గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు అన్నసరం సురేష్ గౌడ్, నారాయణరావుపేట మండల కేంద్రంలో మండల అద్యక్షుడు మేడికాయల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సమావేశాలకు ఆయన ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నిధులను కేటాయించేది కేంద్ర ప్రభుత్వమేనని తెలిసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల ప్రబారి తుంగ కనకయ్య, మండల ఎన్నికల ప్రబారి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల్ల రమేష్ గౌడ్, మండల ఇన్చార్జ్



వాసర యాద మల్లు, నరేష్, శ్రీనివాస్ రెడ్డి, గడ్డం శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై ప్రజలు

## అప్రమత్తంగా ఉండండి ఎస్సై చైతన్య కిరణ్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు పొంగి ప్రవహించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రహదారులు నీటితో నిండిపోవచ్చని ముందస్తు హెచ్చరిక ఇవ్వుతూ, ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సెల్ఫీల కోసం ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలతో చెలగాటం ఆడకూడదని, ఉధృత ప్రవాహం ఉన్న చోట్లకు చేరరాదని సూచించారు. వాగులు, వంకల వద్దకు చేపల వేటకు జాలర్లు వెళ్లకూడదు. పశువులను కాయడానికి నదులు, వాగులు, చెరువుల దగ్గరకు తీసుకెళ్లకుండా జాగ్రత్త వహించాలని కోరారు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకూడదని, సాధ్యమైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని ప్రజలకు ఎస్సై సూచించారు

వర్షాల వల్ల ప్రమాదకరంగా మారే ప్రాంతాల్లో ఎలాంటి విపత్తులు జరుగకుండా మండల పోలీసులు మరియు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.

ప్రజలందరూ జాగ్రత్తగా ఉండి, అవసరమైతే మాత్రమే బయటకు వెళ్ళండి అని ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు.

# నాయి బ్రాహ్మణుల వృత్తిని దెబ్బతీసే ఆర్టికల్ 19ను ఎత్తివేయాలి



కౌడిపల్లి మేజర్ న్యూస్: కుల వృత్తే జీవనాధారంగా బతుకుతున్న నాయి బ్రాహ్మణులకు ఆర్టికల్ 19తో అన్యాయం జరుగుతుం ది కాబట్టి నాయి బ్రాహ్మణుల వృత్తిని దెబ్బతీసే ఆర్టికల్ 19ను ఎత్తివేయాలి కౌడిపల్లి నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నాడు మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు రమేష్ నాయి, జిల్లా అధ్యక్షుడు స్వామి నాయి మాట్లాడుతూ ఆర్టికల్ 19 లో ఉన్న 18వ సవరణను సవరించి కులవృత్తులను ఆదుకోవాలి అన్నారు. నాయి బ్రాహ్మనేతరులు సెలూన్ షాప్ పెట్టుకోవచ్చున్న నిబంధన ఉన్న ఆర్టికల్ 19ని రద్దు చేయాలన్నారు. పూట గడవని స్థితిలో నాయి బ్రాహ్మణులు ఉన్నారనీ, గ్రామీణ ప్రాంతాల్లో మొదటి నుంచి మంగలి షాపులతోనే జీవనం సాగిస్తున్నామని నాయి బ్రాహ్మనేతరులు సెలూన్ షాపులు పెట్టుకోవచ్చని హైకోర్టు తీర్పు ఇవ్వడం విచారకరనీ అన్నారు. మా నాయి క్షౌరశాలలకు (హైర్ సెలూన్) ఇతర కులస్తులు పెట్టినచో చాలా కాలం నుండి చేసిన నాయి బ్రాహ్మణులు జీవనోపాధి కోల్పోతారు కాబట్టి మా కులవృత్తులను కాపాడాలని ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. మా కులవృత్తిని మా నాయి బ్రాహ్మణులకు మాత్రమే హక్కుగా చేసి పేటెంట్ హక్కును కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది.న్యాయస్థానం మరొకసారి పునరాలోచన చేసి కులవృత్తిని నమ్ముకున్న నాయి బ్రాహ్మణులకు న్యాయం చేయాలని కోరారు. నాయి బ్రాహ్మణులను అన్యాయం జరుగుతున్నా రాజకీయ నాయకులు, పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయి బ్రాహ్మణ నాయకులు మండల ఇంఛార్జి లింగం నాయి, కోశాధికారి మహేందర్ నాయి, సభ్యులు ప్రవీణ్ నాయి, రవి నాయి, సతీష్ నాయి, రాజు నాయి, రమేష్ నాయి తదితరులు పాల్గొన్నారు.

# వట్టిపల్లి మండలం,నాగులపల్లి లో

## మిషన్ భగీరథ నల్ల నీళ్ల సరఫరా



వట్టిపల్లి , సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండలంలోని నాగులపల్లి గ్రామంలో తాగునీరు, మిషన్ భగీరథ, నీరు ఒక గల్లీకి వస్తే ఇంకొక గల్లీకి సరఫరా జరగడం లేదని ,ఆ కారణంగా గ్రామస్తులు ఆలోచించి ,పైపులైన్లకు రెండు వాలులు బిగించుకున్నారు. వాలులు బిగించడానికి అయిన ఖర్చులు పి, చంద్రారెడ్డి బరించుకున్నారు. వాలులు బిగించడం చేత, గ్రామమంతటా నీటి సరఫరా చక్కగా జరుగుతుందన్నారు. గ్రామస్తులు అందరూ సంతోషపడ్డారు. ఇట్టి కార్యక్రమంలో పంగ,చంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపు

## మామిడిపల్లి మాజీ సర్పంచ్ హమీద్ పాషా



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే విజయం సాధిస్తుందని ఆ పార్టీ మామిడిపల్లి మాజీ సర్పంచ్ హమీద్ పాషా ధీమా వ్యక్తం చేశారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం జరిగిందని తెలిపారు రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ మహిళల ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం రైతు భరోసా భూభారతి కొత్త చట్టం ఇలా ఎన్నో హామీలను నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



ముపల్లి మేజర్ న్యూస్:- మునిపల్లి మండలంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తమ పార్టీ అధినేత వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాజీ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుక మునిపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ యువత అధ్యక్షుడు ఎం. ఆనంద్ రావు, మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారి పాండు , చీలపల్లి మాజీ ఎంపీటీసీ పిల్లోడి లక్ష్మీ నాగేష్, హైద్ల పుర్ యువ నాయకుల గొర్రె గట్టు విట్టల్, మాజీ ఎంపీటీసీ సంతోష్ గౌడ్, నాయకులు శివకుమార్, పేట శివకుమార్ , అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





సంగారెడ్డి మేజర్ న్యూస్: భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంటల తారకరామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు గురువారం సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టాయి. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, “ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకుంటూ రాష్ట్రానికి సేవలందించాలని కోరుకుంటున్నాం” అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సిడిసి చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, డా. శ్రీహరి, చింత గోపాల్, పట్టణ అధ్యక్షుడు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పాండురంగం, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విఠల్, ఆంజనేయులు, వీరేశం, గోవర్ధన్ రెడ్డి, రషీద్, మజీద్, శ్రవణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## : యు ఎస్ పి సి డిమాండ్



కౌడిపల్లి మేజర్ న్యూస్: ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల తక్షణ పరిష్కారం కోసం, దశలవారీగా ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా గురువారం కౌడిపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని టిఎస్యుటిఎఫ్ మెదక్ జిల్లా కార్యదర్శి ఎస్ కే నాగుల్ మీరా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు మరియు పదోన్నతుల షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలని, జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, 40 మంది విద్యార్థులున్న ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికొక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలని, పి.అర్.సి నివేదికను వెంటనే తెప్పించుకొని జూలై 1,2023 నుండి అమలుచేయాలని, సి పి ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2003 డిఎస్సి వారికి కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పాత పెన్షన్ అమలు చేయాలని, కే జి బి వి సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమంబేసిక్ పే అమలు చేయాలని, సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని అశాస్త్రీయంగా ఉన్న గురుకుల పాఠశాలల టైం టేబుల్ ను సవరించాలని వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేయవలసిందిగా ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి టి ఎస్ యు టి ఎఫ్ మండలనాయకులు కౌడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి మహేష్, అధ్యక్షులు శేషగిరిరావు, సి హెచ్ రవీందర్ ,మాణిక్యం, అనిత, పరమేశ్వరి,మమత, లత, తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ మాసంలో శ్రీమద్ కాశీ జగద్గురువుల సంగారెడ్డి లో పర్యటన

**– జూలై 25 నుంచి ఆగస్టు 8 వరకు వివిధ మండలాల్లో అనుష్ఠానాలు 79వ జయంతి వేడుకలకు రంగం సిద్ధం**



సదాశివపేట, జూలై 24 మేజర్ న్యూస్ : వీరశైవ లింగాయత జంగమ పీఠాధిపతి, శ్రీమద్ కాశి జ్ఞాన సింహానాదేశ్వర పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 జగద్గురు డాక్టర్ చంద్రశేఖర శివాచార్య మహాస్వాములు శ్రావణ మాసం సందర్భంగా జూలై 25 నుండి ఆగస్టు 8 వరకు సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా పలు గ్రామాల్లో పూజా కార్యక్రమాలు, అనుష్ఠానాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**పర్యటన షెడ్యూల్ ప్రకారం:** జూలై 26, 27: బడంపేట్, కోహిర్ మండలంలోని రాచన్న స్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో స్వాగత కార్యక్రమాలు

జూలై 28, 29: మరెల్లి గ్రామంలో వీరశైవ లింగబలిజ సంఘం ఆధ్వర్యంలో పూజలు

జూలై 30: నారాయణఖేడ్ – వీరశైవ లింగాయత సమాజం

జూలై 31: బాన్సువాడ – వీరశైవ లింగాయత సమాజం

ఆగస్టు 1–3: బోధన్ – వీరశైవ లింగాయత జంగమ సమాజాలు

ఆగస్టు 4–8: సదాశివపేట – చౌకిమట్టం కేంద్రంలో పూజా కార్యక్రమాలు, సత్సంగాలు

జగద్గురువుల 79వ జయంతి వేడుకలు ఆగస్టు 8 నాడు సదాశివపేటలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు చౌకిమట్టం అధ్యక్షుడు చీల్ల మల్లన్న తెలిపారు.

ఈ సందర్భంగా రాష్ట్ర వీరశైవ ధర్మ ప్రచార సంఘం అధ్యక్షులు జగదేవ్ హిరామట్, సంగారెడ్డి జిల్లా కన్వీనర్ అన్మిశెట్టి జయప్రకాశ్ మీడియాతో మాట్లాడుతూ, "ఈ మహోత్సవాల్లో జిల్లా, రాష్ట్రస్థాయి వీరశైవ లింగాయత, జంగమ సమాజ సభ్యులు అందరూ పాల్గొని జగద్గురువుల ఆశీస్సులు పొందగలరు" అని పిలుపునిచ్చారు.

# సంగారెడ్డిలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో వైభవంగా బోనాలు

**– ఉద్యోగుల సమన్వయానికి మార్గదర్శకంగా పండుగ వేడుకలు**

సంగారెడ్డి మేజర్ న్యూస్: టీఎన్జీవోస్ సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పండుగను జిల్లా అన్ని శాఖల ఉద్యోగులు, అధికారులు ఎంతో ఉత్సాహంగా జరిపారు.

ఈ వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర టీఎన్జీవోస్ అధ్యక్షుడు మారం జగదీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ముజీబ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని జిల్లా టీఎన్జీవో జేఏసీ చైర్మన్ మొహమ్మద్ జావిద్ అలీ, కార్యదర్శి



వేల్పూరు రవి నేతృత్వంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జావిద్ అలీ మాట్లాడుతూ, "ఉద్యోగులు నిత్యం ఒత్తిడిలో పని చేస్తూ ఉంటారు. ఈ తరహా పండుగలు ఉద్యోగుల భక్తి భావనతో పాటు, సంస్థాగత ఐక్యతను పెంపొందిస్తాయి" అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర నేతలకు శాలువాలతో సన్మానం చేసి, జ్ఞాపికలు అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీష్ మాట్లాడుతూ, "ఉద్యోగుల హక్కుల కోసం టీఎన్జీవోస్ నిరంతరం పోరాటం చేస్తోంది. ఉద్యోగుల అభిప్రాయాలు ప్రభుత్వ నిర్ణయాల్లో ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ముజీబ్ మాట్లాడుతూ, "ఈరోజు జిల్లాలో జరిగిన పండుగ వాతావరణం ఉద్యోగుల మధ్య అనురాగాన్ని, స్నేహాన్ని పెంచింది. ఇది జిల్లాకు గౌరవాన్నిచ్చే కార్యక్రమం" అని కొనియాడారు. పండుగ సందర్భంగా ఉద్యోగులు దేవతలకు బోనాలు సమర్పించి, సంప్రదాయ నృత్యాలు, కళాప్రదర్శనలు చేశారు. పండుగ వంటకాలు అందరికి ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమం ముగింపు సమయంలో మహాప్రసాద వితరణ నిర్వహించారు. ఈ విజయవంతమైన కార్యక్రమం కోసం జిల్లా నాయకులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, జిల్లా కార్యవర్గం సభ్యులు, పట్టణ టీఎన్జీవో కార్యవర్గం సభ్యులు సమష్టిగా కృషి చేశారు. ఈ కార్యక్రమం ఉద్యోగ సంఘాల ఐక్యతకు, సాంస్కృతిక విలువల పరిరక్షణకు ప్రతిరూపంగా నిలిచింది.

# వట్టిపల్లి మండల కేంద్రంలో

**బిజెపి పార్టీ కార్యకర్తల సమావేశం**



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండల కేంద్రంలో, బిజెపి పార్టీ కార్యాలయంలో గురువారం నాడు, అందోల్ నియోజకవర్గ కన్వీనర్, మటం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ,రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామ పంచాయతీ సర్పంచ్ ,ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలకు పోటీ చేయడానికి సభ్యులు సిద్ధంగా ఉండాలన్నారు. గెలుపే లక్ష్యంగా కార్యకర్తలందరు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో, ఎం చంద్రశేఖర్ తో పాటు, మండల అధ్యక్షులు అశోక్, జనరల్ సెక్రెటరి వడ్ల నాగేష్, సురేష్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ప్రభుత్వ భూమిలో అనుమతిలేని నిర్మాణాలు

**: అధికారుల నిర్లక్ష్యంతో మోసపూరితంగా క్రమబద్ధీకరణ ఫిర్యాదులు పెండింగ్‌లోనే**



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ భూములపై అనుమతుల్లేకుండా అడ్డగోలు షెడ్డులు, నిర్మాణాలు కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పట్టణంలోని బైపాస్ రోడ్డుకు సమీపంలో, ఎం.పి.డి.ఓ కార్యాలయానికి ఎదురుగా ఉన్న సర్వే నం. 374 లో, ఇళ్లు లేకపోయినా తప్పుదారి పట్టే పత్రాలతో మోసపూరితంగా 59 కింద క్రమబద్ధీకరణ పొందినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ అక్రమంగా తాత్కాలిక షెడ్డులు, నిర్మాణాలు వేస్తున్నా... రెవిన్యూ, మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం స్థానికులను తీవ్రంగా ఆందోళనకు గురిచేస్తోంది. సి.సి.ఎల్.ఏ, సి.డి.ఎం.ఏ, జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఈ వ్యవహారంపై ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నా ఆక్రమణదారులు నిర్మాణాలను నిర్భందంగా కొనసాగిస్తున్నారు. 59 నిబంధనల ప్రకారం, కేవలం ఇప్పటికే నిర్మించి నివాసం ఉన్నవారికే క్రమబద్ధీకరణ అర్హత ఉండగా, ఇక్కడ మాత్రం ఇళ్లే లేకుండా, పక్కా పత్రాల్లేని నిర్మాణాలకు క్రమబద్ధీకరణ లభించడం అనుమానాలకు తావిస్తోంది. తహసీల్దార్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లు ఆక్రమణదారులకు తోడ్పాటుగా వ్యవహరిస్తున్నారంటూ సామాజిక కార్యకర్తలు, పట్టణ వాసులు మండిపడుతున్నారు. వారు మాట్లాడుతూ, "స్వచ్ఛమైన పాలనకు అడ్డుపడే అధికారులు, వారి వ్యవహార శైలి పై జిల్లా స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేస్తున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– జిన్నారం పి హెచ్ సి డాక్టర్ కోమలి – గడ్డపోతారం మున్సిపాలిటీ కార్యాలయంలో అవగాహన సదస్సు**




జిన్నారం మేజర్ న్యూస్:సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి కోమలి అన్నారు. గురువారం గడ్డపోతారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.మలేరియా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బోదకాలు వ్యాధి నివారణకు ఆగస్టు 10వ తేదీ నుంచి 15 రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా రెండు సంవత్సరాల పైబడిన వారికి ఆల్బెండజోల్ మాత్రాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, ఆర్ ఓ మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, కార్యాలయ అధికారులు, సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కళాశాల నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## : దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్య ,శాఖ మంత్రి

◆ జేఎన్టీయూ కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి. ◆ చౌటకూర్ లో కేజీబీవీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్ ల నిర్మాణాలకు స్థల పరిశీలన. ◆ చౌటకూర్ మండలంలో ప్రజా ప్రతినిధులతో సమావేశమైన మంత్రి. ◆ చౌటకూర్ ,అందోల్ మండలాలలో మంత్రి పర్యటన.





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం అందోల్ ,చౌటకూర్ మండలాలలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా అందోల్, చౌటకూర్ మండలాలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు. చోటకూర్ మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణాలకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి స్థల పరిశీలన చేశారు. అనంతరం సుల్తాన్ పూర్ జేఎన్టీయూ కళాశాలలో ప్రహరీ గోడ నిర్మాణం పనులు తనిఖీ చేశారు. కళాశాలలో అతని ఆడిటోరియం 200 అడుగుల టవర్, సైన్స్ ల్యాబ్ లు నిర్మాణంలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. మంత్రి సహకారంతో విద్యార్థులకు అందించిన 100 సైకిళ్లను మంత్రి పరిశీలించారు. మంత్రి స్వయంగా సైకిల్ నడిపి విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం జోగిపేటలో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల పనులను పరిశీలించారు పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చౌటకూర్ మండలంలోని ఒక హొటల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో మంత్రి సమావేశం అయ్యారు ఈ సందర్భంగా మంత్రి హొటల్ వంటగదిని ఆకస్మికంగా పరిశీలించారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు తప్పకుండా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ఆర్డీఓ పాండు, మండల రెవెన్యూ అధికారులు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏడాదిలో అందోలు రూపురేఖలు మారుస్తా

## ● ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల పనులు పరిశీలన : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర



అందోలు పాలిటెక్నిక్ కళాశాల వద్ద నిర్మించిన బస్టాండ్‌ను పరిశీలిస్తున్న మంత్రి దామోదర్

అందోల్ మేజర్ న్యూస్: మరో ఏడాదిలో నియోజకవర్గ కేంద్రం రూపురేఖలు మారిపోతాయని రాష్ట్ర వెద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం అందోలు వద్ద నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాల, 150 పడకల ఆసుపత్రి భవనాల నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. అందోలు మండలంలోని పోతిరెడ్డిపల్లి శివారు ప్రాంతంలో ఫ్యాక్టరీల ఏర్పాటు చేసే ఆలోచన ఉందని, దీనివల్ల నిరుద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. అందోలు శివారు నుంచి అందోలు అంబేద్కర్ విగ్రహం, అన్నాసాగర్ వరకు ఫోర్‌లైన్ రోడ్డు పనులు కూడా పూర్తి కావస్తున్నాయని, రోడ్డు డివైర్ పనులను కూడా తొందరగా ప్రారంభించి లైటింగ్ ఏర్పాటు చేయాలని రోడ్లు భవనాల శాఖ డిప్యూటీఈఈ రవీందర్‌ను ఆదేశించారు. పాలిటెక్నిక్ కళాశాల వద్ద నిర్మించిన రెండ్ బస్‌స్టాప్‌లను స్వయంగా పరిశీలించారు. అందోలు ప్రధాన రహదారి వద్ద ఉన్న బురుజు క్రాసింగ్ వద్ద ఇళ్ల తొలగింపుపై ఆర్డీఓ పాండుతో మాట్లాడారు. రోడ్డు వెడల్పు పనులు ఏర్పాట్లులో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, మంత్రి కూతురు త్రిష రాజనర్సింహ, మాజీ కౌన్సిలర్లు సురేందర్‌గౌడ్, హరికృష్ణాగౌడ్, మునిపల్లి ఎంపీపీ మాజీ అధ్యక్షుడు రాంరెడ్డి, ఆత్మకమిటీ డైరెక్టర్ ఖాలేద్, మైనార్టీ నాయకుడు చోటూ ఖాన్‌లతో పలువురు పాల్గొన్నారు.

# పార్క్ స్థలంలో అక్రమంగా రోడ్డు నిర్మాణం

## పర్యవేక్షణ లోపంతో పార్క్ స్థలం కబ్జా

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఎన్రిచ్ పార్కులు కబ్జాలకు గురవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సర్వే సంఖ్య 84,85లోని ఓ పార్కును కబ్జా చేసేందుకు రాత్రికి రాత్రే అక్రమంగా రోడ్డు నిర్మించారు.పార్క్ నిర్వహణ లోపంతో ఉన్నట్లు గుర్తించిన కబ్జాదారులు





రెచ్చిపోతున్నారని స్థానికులు వాపోయారు.పార్క్ బౌండరీ పూర్తిగా శిధిలావస్థకు చేరడం జరిగిందంటున్నారు.రక్షణా చర్యలు లేకపోవడంతో పార్క్ స్థలం కబ్జాలకు గురవుతుందని మున్సిపల్ అధికారులు పార్కులు రక్షించి ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# 90 రోజుల మధ్యవర్తిత్వా డ్రైవ్ తో కేసుల పరిష్కారం




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుచనలతో జిల్లా న్యాయ సేవ్షాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య స్థానిక కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్యానెల్ న్యాయవాదులు మరియు బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి 90 రోజులు మధ్యవర్తిత్వ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జులై 1, 2025 నుండి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ దేశంలోని మీడియేషన్ క్యాన్సిలేషన్ ప్రాజెక్ట్ కమిటీ సహకారంతో స్పెషల్ మీడియా ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఇది దేశంలోని అన్ని తాలూకా కోర్టులు, జిల్లా కోర్టులో ,హైకోర్టులలో పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి 90 రోజుల మధ్యవర్తిత్వ డ్రైవ్ అని వారు వివరించారు. జిల్లా అంతట కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసుల్లో మధ్యవర్తిత్వం నిర్వహించడం ద్వారా సామరస్య పూర్వక పరిష్కారం తీసుకోవడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వివరించారు, దీని కింద వర్తించే కేసులలో గరిష్ట సామరస్యపూర్వక పరిష్కారాన్ని సాధించే లక్ష్యంతో కోర్టుల నుండి కేసులను మధ్యవర్తిత్వానికి సూచించడానికి ప్రయత్నాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో వివాహ వివాదాలు, ప్రమాదా క్లెయిమ్, గృహహింస, చెక్ బౌన్స్, వాణిజ్య వివాదాలు, సర్వీస్ విషయాల, క్రిమినల్ కాంపౌండ్ కేసెస్, వినియోగదారుల వివాదాల కేసులు, రుణ రికవరి కేసులు, విభజన కేసులు, తొలగింపు కేసులు, భూ సేకరణ కేసులు ఇతర తగిన సివిల్ కేసులకు సంబంధించిన వారి పెండింగ్ కేసులను సామరస్య పూర్వక పరిష్కారం కోసం కోర్టులలో మధ్యవర్తిత్వం చేయమని వారు పార్టీలను అభ్యర్థించారు దీనివల్ల ప్రజలు పెండింగ్లో తమ కేసులను కోర్టులో మధ్యవర్తిత్వం వహించాలని ఆ కేసులను పరిష్కరించే ప్రయత్నాలలో పూర్తి సహకారాన్ని అందించాలని వారు కోరారు. ఈ సమావేశాం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య , ప్యానెల్ న్యాయవాదులు మరియు బార్ అసోసియేషన్ న్యాయవాదుల తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పనుల్లో వేగం పెంచాలి

## -అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనుల్లో వేగం పెంచాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు.





గురువారం రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో జడ్పీ సీఈఓ రమేష్, ఎంపీడీవో మురళీధర్ శర్మ లతో కలిసి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఆమె పలు సూచనలను చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకే ఇండ్ల ను కట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో స్వామి, ఎంపీవో విష్ణు, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గరిపల్లి రాములు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పుల్లూరు కనకయ్య గౌడ్, నాయకులు అంజిరెడ్డి, ఒగ్గు యాదయ్య, పంచాయతీ కార్యదర్శి గౌస్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గోన్నారు.

# 24 గంటల్లో చేదించిన పోలీసులు హత్య చేసిన సంఘటనలో ఇద్దరు నిందితులు అరెస్టు

**: తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్  సిఐ రంగాకృష్ణ**



తూప్రాన్:మేజర్ న్యూస్ : తూప్రాన్ డిఎస్పి కార్యాలయంలో గురువారం సాయంత్రం 6 గంటలకు విలేకర్ల.సమావేశంలో డిఎస్పి నరేందర్ గౌడ్ హత్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు తూప్రాన్ డిఎస్పి డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. సమావేశంలో అత్య సంఘటన వివరాలను వివరించారు శివంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మక్దూంపూర్ గ్రామ శివారులో తూప్రాన్ నుండి నర్సాపూర్ వెళ్ళు రోడ్డు కు సుమారు 100 మీటర్ల దూరంలో గజేంద్రుల లక్ష్మీనారాయణ బీడు భూములు ఒక గుర్తుతెలియని వ్యక్తి వయసు సుమారు 20 నుంచి 25 సంవత్సరాల మధ్యలో ఉన్న వ్యక్తిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బండరాయితో తలపై కొట్టి చంపేసినట్లు మక్దూంపూర్ పంచాయతీ సెక్రెటరీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా అట్టి గుర్తుతెలియని వ్యక్తి  యొక్క ఫోటోలను వాట్సప్ లో వివిధ గ్రూపుల్లో పెట్టగా అట్టి వ్యక్తి యొక్క కుటుంబ సభ్యులు వచ్చి అతని యొక్క తల వెంట్రుకలు, శరీర భాగాలను గుర్తు పట్టి  వారికి కి చెందిన మహమ్మద్ సబీల్ (బీ 21) సంవత్సరాలు వృత్తి: కారు పెయింటింగ్ వర్క్ బోరబండ హైదరాబాద్ అని తెలిపినారని డిఎస్పి వివరించారు దర్యాప్తులో తెలిసినది ఏమనగా షాబిల్, అప్సర్ చిన్న నాన్న కూతురును  పరిచయం చేసుకొని ప్రేమించి సుమారు ఈనెల రెండో తేదీన తీసుకొని పోయి వచ్చి తరువాత పెండ్లి చేద్దాం ఇరువురు నచ్చజేప్పుకొని వెళ్ళిపోగా తదుపరి 15 రోజుల నుండి సాబిల్,  అప్సర్ కు  ఫోన్ చేసి మీ చిన్న నాన్న కూతురు, నాతో  దిగిన ఫోటోలు నా దగ్గర ఉన్నవి ఆమెను నాతో పెళ్లి చేయకపోతే ఫోటోలను సోషల్ మీడియా, ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ లో పెట్టుతాను అని చెప్పడంతో అప్సర్ అట్టి ఫోటోలను డిలీట్ చేయమని ఎన్నిసార్లు చెప్పిన సాబీల్ వినకపోవడంతో సాబీల్ ను చంపివేస్తేనే నాకు మన శాంతి దొరుకుతుందని అని ఈనెల 21.07.2025 నాడు సయ్యద్ అప్సర్(34) కులం:ముస్లిం:కార్ డేటింగ,పెయింటింగ్ వర్క్ R/o న్యూ అల్లాపూర్ బోరబండ హైదరాబాద్, ప్రస్తుత నివాసం సంగారెడ్డి గారు అతనికి పరిచయమున్న సారోల్ల సంతోష్: ( 39) పద్మశాలి, వృత్తి:వంట మాస్టర్, నివాసము: పోతిరెడ్డి పల్లి  గ్రామము, సంగారెడ్డి మండలము జిల్లా ఫోన్ చేసి హైదరాబాద్ వెల్లి వద్దామని చెప్పగా అతను వచ్చినా తదుపరి షాబిల్ కు ఫోన్ చేసి ఎక్కడికైనా వెళ్లి ఎంజాయి చేద్దాం అని తులసినగర్ న్యూ బ్రిడ్జి వద్దకు రమ్మని చెప్పగా సబీల్ రాగ అతని కారులో ఎక్కించుకొని మక్దూంపూర్ గ్రామ శివారులో గ్రామా శివరులోనికి తీసుకొని వచ్చి షాబిల్ ను ఫోన్లో ఉన్న అతని చెల్లెలు ఫోటోలను డిలీట్ చేయమని చెప్పగా అతను వినకుండా నేను డిలీట్ చేయను ఏం చేసుకుంటారో చేసుకోండి అని అనడంతోనే అతని చంపివేస్తేనే మన శాంతిగా ఉండవచ్చు అని అనుకొని చంపాలనే ఉద్యశంతో కారులో నుండి షాబిల్ ను బయటకు గుంజి  ఫోన్ లాక్కొని  షాబిల్ గొంతు పట్టి పిసికి నాడని ఆయనతో పాటు ఉన్నసంతోష్ సాబీల్ జుట్టు పట్టుకుని పక్కకున్న ఫ్రీ కాస్ట్ వాలు గోడకు బలంగా తలను కొట్టగా స్పృహ తప్పిపోయి కింద పడిపోగా, పక్కనే ఉన్న బండరాయితో షాబిల్ తలపై కొట్టి చనిపోయినాడు అని నిర్ధారించుకొని అక్కడి నుండి పారి పోయినారని చెప్పారు. అతని నగ్నంగా ఉంచి అతని బట్టలను విప్పి దూరంగా పడేశారు. తేది 24.07.2025 నాడు తూప్రాన్ టోల్గెట్ వద్ద తూప్రాన్ సిఐ రంగా కృష్ణ, శివంపేట్ ఎస్సై మధుకర్ రెడ్డి, వారిని పట్టుకొని విచారించగా సాబీల్ ను చంపిననేరంను ఒప్పుకున్నారని  మృతుడుమహమ్మద్ షాబిల్ తండ్రి హనీఫ్ వయసు 21 సంవత్సరం వృత్తి కార్ డెంటింగ్ మరియు పెయింటింగ్ వర్క్ బోరబండ హైదరాబాద్

నిందితులు ఏ వన్: సయ్యద్ అప్సర్ (: 34), సంవత్సరాలు,  వృతి:కార్ డేటింగ్ , పెయింటింగ్ వర్క్ R/o న్యూ అల్లాపూర్ బోరబండ హైదరాబాద్, ప్రస్తుత నివాసం సంగారెడ్డి  ఏ2: సారోల్ల సంతోష్( 39) , కులము: పద్మశాలి, వృత్తి:వంట మాస్టర్, నివాసము: పోతిరెడ్డి పల్లి  గ్రామము, సంగారెడ్డి మండలము మరియు జిల్లా

స్వాదిన పరచుకున్న వస్తువులు : మారుతి స్విఫ్ట్ కారు నెంబర్( TS05EK5466) రెండు  స్మార్ట్ ఫోన్  మృతుని దుస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు డిఎస్పి నరేంద్ర గౌడ్ చెప్పారు . హత్యఛేదించడంలో శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి, సీఐ రంగాకృష్ణను, సిబ్బందిని ఆయన అభినందించారు.

## కొల్చారం తాసిల్దార్ కి టీ ఎస్ యు టి ఎఫ్ వినతి పత్రం అందించారు

### – ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ( యూ ఎస్ పి సి)



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లో కొల్చారం మండలం తాసిల్దార్ చేపట్టిన మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు  కుల్చారం మండల తహశీల్దార్ శ్రీనివాస్ గారికివినతిపత్రం సమర్పించిన టీఎస్ యు టి ఎఫ్ కూల్చారం మండల బాధ్యులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే వివక్షకు గురైన విద్యారంగం ఉపాధ్యాయ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఉద్యోగులు కానీ కొత్త రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు గడిచిన ఇటువంటి పరిష్కారం దర్నందున ప్రతిఏటా ప్రభుత్వ విద్యా సంఘం పరిస్థితి ద్వితీయం అవుతున్న పరిస్థితులు కనబడుతున్నాయి సాధన ఉద్యమ పార్టీగా తమను తాము ప్రకటించుకుని అధికారంలోకి వచ్చి పదిహేనులు పాలించిన పెద్ద ప్రభుత్వం రాష్ట్రంలోని విచారంగా న్ని విధ్వంసానికి గురిచేసింది ప్రభుత్వ ఉద్యోగానికి బడ్జెట్ విషయంలో తగ్గించి ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యమైంది ప్రశ్నించిన వారిపై కేసు పెట్టి కోటు జుట్టు తిప్పిందని మరోవైపు ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడిన సంఘాలను అణచివేసింది ఇలాంటి తరుణంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా పాలన అందిస్తామని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని యోగా ఉపాధ్యాయ కార్మికులకు మేలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టింది కొత్త ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గెలిచిన దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న బదిలీలు పదోన్నతులు నూతన ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం ద్వారా కొత్త సానుకూల పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉపాధ్యాయులు దీర్ఘకాలికంగా ఎదురుచూస్తున్నారు ఉమ్మడి రాష్ట్రంలో జోగ ఉపాధ్యాయుల పెన్షనర్ జేఏసీకి ఐక్యంగా పోరాడి అనేక హక్కులు సాధించుకున్న చరిత్ర ఎంతగా నో కానీ తెలంగాణ ఏర్పాటు అనంతరం పాలకుల నియంతృత విధానాల పట్ల ఐక్య ఉద్యమాల నిర్వీర్ ఏమయ్యాయి ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని పాఠశాల ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కనకరాజు సార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమ్లా నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి  తదితరులు పాల్గొన్నారు.

## ఇస్నాపూర్ లో శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

**- 25,26,27 శ్రీ బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన హోమం**

**- ఆత్మీయ భక్తజనులు గ్రామ ప్రజలు అందరూ ఆహ్వానితులే**

**- భక్తులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి కృపకు పాత్రులు కాగలరు**

**ఇస్నాపూర్ కురుమ సంఘం నిర్వాహకులు**

పటాన్చెరు మేజర్ న్యూస్....పటాన్చెరు మండలంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 25,26,27 తేదీల్లో అక్క మహంకాళి నూతన శ్రీ శ్రీ బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు





నిర్వాహకులు తెలిపారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో మూడు రోజులు ప్రత్యేక పూజలు చేపట్టనున్నారు. విగ్రహాలను గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఊరేగించి అనంతరం వేద పండితులు పూజా కార్యక్రమాలు చేపట్టి విగ్రహ ప్రతిష్టాపన చేయనున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ దేవాలయ నిర్మాణం లోక కళ్యాణం కోసం ఆధ్యాత్మికతము భవిష్య తరాలకు అందించాలని మానవ జీవన నిర్మాణంలో దేవాలయాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని,ఇంత గొప్ప కార్యాన్ని మొదలుపెట్టిన ఆలయ కమిటీ,గ్రామ పెద్దలకు తోటి నిర్వహకులు ఆత్మీయ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్వామి వారి భక్తులు విచ్చేసి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతం చేసి బీరప్ప స్వామి ఆశీర్వాదం తీసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

## కేటీఆర్ ను కలిసిన జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిక్షపతి



అందోల్ మేజర్ న్యూస్: బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా తెలంగాణ భవన్ లో కేటీఆర్ గారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి.

## ముత్యాలమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమం



అందోల్ మేజర్ న్యూస్ : శ్రావణమాస సందర్భంగా జోగిపేట ముత్యాలమ్మ దేవాలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.వార్షికోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు దంపతులు దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. కీర్తి శేషులు కటుకం వేణుగోపాల్ తనయులు కటుకం ప్రవీణ్, నవీన్ ఆధ్వర్యములో అమ్మ వారికీ అభిషేకం, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## గొల్లగూడెంలో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు

### బాలు యాదవ్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహణ

### పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి, జాజుల శ్రీనివాస్ గౌడ్



సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఆషాఢమాసం పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని గొల్లగూడెంలో ఫలహారం బండి ఊరేగింపు మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు లాడే శిరీష, బాలు యాదవ్ ఆధ్వర్యంలో గనంగా నిర్వహించారు. ఉత్సవానికి ముఖ్య అతిథులుగా టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, పుష్ప నాగేశ్ యాదవ్ హాజరై ఫలహారం బండికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గొల్లగూడెంలోని లడే బాలు నివాసం వద్ద ప్రారంభమైన ఈ ఊరేగింపులో పోతురాజుల నృత్యాలు, సాంప్రదాయ మేళతాళాల మధ్య ఉత్సాహంగా సాగింది. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణాన్ని అలరిస్తూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు తాటిపల్లి పాండు, యాదగిరి, రమేష్ యాదవ్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, 9వ వార్డు గొల్లగూడెం వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారిని అతిథులు అభినందించారు.

# వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలి

**- పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయాలి - అందాల పోటీలకు డబ్బులుంటాయి. పెన్షన్ పెంపుకోసం డబ్బులు లేవా?.**
**-ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్లు వికలాంగుల కు కేటాయించాలి. - సెర్ప్ కార్యాలయం ముందు వర్షంలో సైతం కొనసాగిన ధర్నాదిగివచ్చిన అధికారులు. - సెర్ప్ సీఈఓతో చర్చలు-హామీతో ధర్నా విరమణ - పెన్షన్ పెంచే వరకు ఉద్యమం ఉధృతం చేస్తాం.. ఎన్ పి ఆర్ డి హెచ్చరిక**






సంగారెడ్డి మెజార్ న్యూస్...వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలని, పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయాలని, ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్లు వికలాంగులకు కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు సెర్ప్ సీఈఓ ముట్టడి జరిగింది.జోరు వర్షంలో సైతం వికలాంగులు ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తముగా హాజరైన వికలాంగులు ధర్నా లో పాల్గొన్నారు.వికలాంగుల ధర్నాతో అధికారులు దిగివచ్చి, సెర్ప్ సీఈఓతో చర్చలు అరగంట పాటు చర్చలు జరిగాయి. సీఈఓ గారు ఇచ్చిన హామీతో ధర్నా విరమించడం జరిగింది.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ 4016 నుండి 6000 లకు వెంటనే పెంచాలని, పెంచిన పెన్షన్ 2024 జనవరి నుండే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న వికలాంగుల పెన్షన్ తో పాటు అన్ని రకాల చేయూత పెన్షన్స్ మంజూరు చేయాలని, తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు 20,000 ప్రత్యేక అలవెన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు

పెన్షన్ పెంపు కోసం 2025 జూలై 5 నుండి 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్స్, ఆర్డిఓ లకు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు. జూలై 17 నాడు 25 జిల్లాలో కలెక్టర్ కార్యాలయల ముందు జరిగిన ధర్నాల్లో వేలాది మంది వికలాంగులు పాల్గొన్న ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ప్రజాపాలన అంటున్న ముఖ్యమంత్రి పెన్షన్ పెంపు, పెండింగ్ పెన్షన్స్ మంజూరు కోసం లక్షలాది మంది వికలాంగులు కన్పించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాంలో చేయూత లబ్ధిదారులు 42 లక్షల మంది ఉన్నారు.వీరిలో 4,90,044 మంది వికలాంగులు పెన్షన్స్ వస్తున్నాయని అన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 4016 నుండి 6000 లకు పెంచి, 2024 జనవరి నుండి అమలు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేస్తున్నారని విమర్శలు చేశారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 19 నెలలు అవుతుంది. కానీ పెన్షన్స్ పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వికలాంగులతో పాటు లక్షలాది మంది చేయూత లబ్ధిదారులు పెన్షన్ మీదనే ఆధారపడి ఉన్నారు.తక్షణమే వికలాంగుల పెన్షన్ తో పాటు అన్ని రకాల చేయూత పెన్షన్స్ పెంచాలని డిమాండ్ చేశారు.2023 డిసెంబర్ నెలలలో ప్రజాపాలనలో పెన్షన్స్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తూ చేసుకున్నారు. ఈ మధ్యకాలంలో ఎయిడ్స్ బాధితులకు మాత్రమే పెన్షన్స్ మంజూరు చేశారు. మిగతా పెన్షన్స్ మంజూరు చేయకపోవడం వలన లబ్ధిదారులు పెన్షన్ మంజూరు కోసం ఎదురుచూస్తున్నారు. వెంటనే పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్ ల కోసం నిధులు లేవని చెబుతున్న ముఖ్యమంత్రి కి అందాల పోటీల నిర్వహణ కోసం కోట్ల రూపాయలు ఎక్కడి నుండి వచ్చాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు చెప్పి వికలాంగులను మోసం చేయాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు.ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ మాట్లాడుతూలి రాష్ట్రంలో తీవ్ర వైకాల్యం కలిగిన వారు సుమారు 15,000 మందికి పైన ఉన్నారు.తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగుల కోసం 24 గంటలు తల్లిదండ్రులు వారికి సేవా చేసుకుంటూ ఉంటున్నారు.మంచానికే పరిమితం కావడం వలన వైద్య ఖర్చులు పెరిగిపోతున్నవి.తీవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ మంజూరు చేయడానికి, లబ్ధిదారుల ఎంపిక ఎంపిక కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ల అధ్యక్షుతన కమిటీలు వేసింది. ఇప్పటికే దరఖాస్తూ చేసిన వారికి జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లలో వెరిఫికేషన్ కూడా పూర్తి అయ్యింది.తక్షణమే తవ్ర వైకాల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ చెల్లించే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా నైబర్ హుడ్ కేంద్రాల్లో పని చేస్తున్న వికలాంగులకు పెన్షన్స్ రద్దు చేశారు. నైబర్ హుడ్ కేంద్రాల్లో పని చేస్తున్న వారికి ప్రభుత్వం అతి తక్కువ వేతనం ఇస్తుంది. వేతనం ఇస్తున్నామనే కారణంతో వికలాంగుల పెన్షన్ రద్దు చేశారు. నైబర్ హుడ్ కేంద్రాల్లో పని చేస్తున్న వికలాంగులకు పెన్షన్ పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న సెల్ఫ్ హెల్ఫ్ గ్రూప్ లలో వికలాంగులనే సీసీ లుగా నియమించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ద్రుష్టికి తీసుకెళ్తాము సీఈఓ హామీ వికలాంగుల పెన్షన్ పెంపు కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి పెన్షన్ పెంచెందుకు కృషి చేస్తానని, రెండు నెలల్లో పెండింగ్ పెన్షన్స్ మంజూరు చేస్తామని సెర్ప్ సీఈఓ దివ్య హామీ ఇచ్చారు. తీవ్ర వైకాల్యం కలిగిన వారికి ప్రత్యేక అలవెన్స్ మంజూరు కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో వికలాంగులకు వాటా కేటాయించెందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారూ.రాష్ట్రంలో కొత్తగా 40 నైబర్ హుడ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, వాటిలోపని చేస్తున్న వారికి వేతనాలు పెంచుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ఉపాధ్యక్షలు రాజు, కాషాప్ప, స్వామీ, ఉపేందర్, నాగలక్ష్మి, మధుబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రమోహన్,ప్రకాష్, జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, మల్లేష్, యం నర్సిములు,పిచందు,భుజంగారెడ్డి,షాహిన్ బేగం, శేఖర్ గౌడ్, బాలయ్య, సుల్తాన్ రమేష్, లలిత, బాలకృష్ణ, మేరీ,మంగమ్మ, నాయకులు లావణ్య, గణేష్, రాజు, శివ,పార్వతి,లక్ష్మిపతి, విజయలక్ష్మి, లతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిద జిల్లాల నుండి వికలాంగులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో వివిధ రకాల ఉపాధ్యాయుల సమస్య పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల నాయకులు గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నంగునూరు తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం దశల వారిగా నిర్వహించే పోరాటంలో భాగంగా గురువారం వినతి పత్రం అందజేసినట్లు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తెలిపారు. పెండింగ్లో ఉపాధ్యాయుల బిల్లులను మంజూరు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పదోన్నతులు, బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. సీపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీ పీ టీ ఎఫ్ నాయకులు ఎస్.కనకయ్య, పొన్నమల్ల హరికృష్ణ, కె.రవి, ఎం.సుశీల, పి.రాజు, డీ టీ ఎఫ్ నాయకులు ఎనగందుల మనీష్ కుమార్, యూ టీ ఎఫ్ నాయకులు జి.గోవర్ధన్, దేవులపల్లి నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# వీరభద్ర స్వామి దేవాలయంలో

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి భక్తి పూర్వక పూజలు**

**ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం**



సంగారెడ్డి, జూలై 24.మేజర్ న్యూస్: సంగారెడ్డి కొత్త బస్టాండ్ సమీపంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని శివలింగానికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు నిర్వహించగా, న్యాయమూర్తి భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ చెక్రేశ్వర్, అర్చకులు శివ పాల్గొన్నారు. భక్తుల సానిధ్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

# తుప్పుపట్టిన తూనికలశాఖ!

**- ప్రజలకు న్యాయం చేయాల్సిన అధికారి కనిపించడు**
**- తనిఖీలు లేవు -ఫోన్లు లిఫ్ట్ చేయడు..**



సంగారెడ్డి మేజర్ న్యూస్: జిల్లాలో తూనికల కొలతల శాఖ (లీగల్ మెట్రాలజీ) అధికారుల విధుల నిర్వహణ తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు వెళ్తాడో తెలియని పరిస్థితుల్లో ఉన్న అధికారి తనిఖీలు చేయకుండా కార్యాలయంలోకి ఓ అడుగు వేయకుండా తప్పించుకుంటున్నాడన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఉన్న ఈ శాఖ అధికారి, నిత్యం కల్తీ, మోసాలకు కళ్లెం వేయడంలో విఫలమయ్యాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రేట్లతో మోసాలు, తక్కువ బరువుతో వస్తువుల విక్రయాలు, వినియోగదారులకు నిత్యం ఎదురయ్యే సమస్యలు. అయితే ఇవన్నీ చూసేందుకు ఉన్న శాఖ అధికారే దాదాపుగా మాయమైనట్లు మారిపోయారు!

**ఫోన్ లిఫ్ట్ చేయడు – ప్రజావాణికి గైర్హాజరు**

ప్రజలు సమస్యలపై సమాచారం ఇవ్వడానికి అధికారికి ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు. ప్రతి వారంలో జరిగే ప్రజావాణి సమావేశాలకు తప్పకుండా గైర్హాజరు కావడం అలవాటుగా మారింది. ఇలా ప్రజలకు అందుబాటులో లేకపోవడం, తనిఖీలు జరపకపోవడం పట్ల వినియోగదారుల హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

**ప్రభుత్వ ఉద్యోగా? ప్రైవేటు ఉద్యోగా ?**

ఇలా అధికారపు వ్యవహారాన్ని తక్కువ చేసి తాను ఎవరికీ జవాబుదారుడు కాదన్నట్టు ప్రవర్తించడం పట్ల "ఇతను ప్రభుత్వ ఉద్యోగిగానే ఉన్నాడా? లేక ప్రైవేటు వ్యక్తిగా మసులుతున్నాడా?" అనే అనుమానాలు కలుగుతున్నాయి. ప్రజలు, సామాజిక కార్యకర్తలు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ చూపి విచారణ జరిపించాలని కోరుతున్నారు.

**తాత్కాలికంగా కాకుండా శాశ్వత పరిష్కారం కావాలి**

ఒక అధికారిని మార్చడం కాకుండా, తూనికలశాఖ విధుల నిర్వహణపై వ్యవస్థపరమైన మార్పులు తెచ్చి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పనితీరు మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. లేదంటే, తక్కువ బరువు గల న్యాయం ప్రజలకు దక్కకపోవడం ఖాయం!